ఆహుతి

భూషణ్

నాన్న మంచంపట్టాడు. ఆయాసం ఎక్కువైంది. మధ్య మధ్య దగ్గుతూ అమితంగా బాధపడుతున్నాడు. రోజూ సాయంత్రానికల్లా వచ్చే అన్నయ్య ఎందుచేతో ఇంతవరకు యింటికి రాలేదు. చిట్టి వచ్చి "అక్కాయ్! నాన్నకు జబ్బు తగ్గుతుందా?" అని జాలిగా అడిగింది. నాకు ఏడుపు పర్యంతం వచ్చింది. చిట్టి మొహంలో విచారంతో కూడిన జాలి కనపడింది. యింత చిన్నవయస్సులో చిట్టి మొహంలో విచారం చూడవలసివచ్చింది. పిల్లలు బెంగపెట్టుకొంటే చిక్కిపోతారు. పెద్దదాన్ని నేనే సముదాయించాలి. "ఛీ! ఏంలేదు. రేపీపాటికి నాన్న మనందర్నీ షికారుకు తీసుకువెళతారు. అన్నం తిని నువ్వెళ్ళి ఆడుకో" అని చిట్టిని సముదాయించాను. "నువ్వీమాట పదిరోజుల్నుంచి చెబుతున్నావక్కాయ్!" అంది జాలిగా. "నాన్నకు రేపే జ్వరం తగ్గుతుందిగా! నేనూ నాన్నా రేపే అన్నం తింటాంలే" అంటూ అక్కడే నిలబడింది చిట్టి.

నాన్న జబ్బు రోజురోజూ ఎక్కువౌతోందేకాని ఏ తగ్గే సూచనలు కనబడటంలేదు. చిట్టి తల నొకసారి నిమిరి "రాచిట్టీ! రా! నాన్నకు జ్వరం తగ్గుతుందిలే. వెంకుగాడిని కూడా పిల్చుకురా. అన్నం తిందురుగాని" అన్నాను. ఇంతల్లోకే వెంకు చిరిగిన చొక్కాతో, రేగినతలతో, ముక్కు ఎగదోసుకుంటూవచ్చి "చూడవే అక్కా! వాళ్ల రామం నన్ను ఉత్తపుణ్యానికి కొట్టాడే." అంటూ కళ్ళు నలుపుకుంటూ, ఏడుస్తూ వెళ్తున్న రామాన్ని చూపించాడు. పన్నెండేళ్ళ వెధవని ఎనిమిదేళ్ళ రాముం కొట్టాడంటే ఎలా నమ్మను? అసలు వెంకు ఆటలకువెళ్తే రోజూ ఎవళ్ళతోటో ఒక్కళ్ళతో దెబ్బలాట తెచ్చుకొందే యింటికి రాడు. చిన్నపిల్లలు. యింటిపరిస్థితులు వాళ్ళకే మర్థమవుతాయి. "నాన్నకు జ్వరంగా ఉంది. గట్టిగా కేకలు వేయకు." అన్నాను. నాన్న విషయం గుర్తుకొచ్చేసరికి రామం గబగబా నాన్న దగ్గరికి పరిగెత్తుకెళ్లాడు. నాన్నకు జ్వరం వచ్చిన దగ్గరనుంచి చిట్టి ఆడుకోనేందుకు యిల్లు కదలటంలేదు. ఇంట్లోనేఉండి నాన్నకు మంచినీళ్ళు మందు అందిస్తూఉండేది. వెంకుమాత్రం బయటకువెళ్తే యిల్లువిషయం మరచిపోతాడు. నాన్నకు జ్వరంగాఉన్నా యింట్లో అప్పుడప్పుడు వెంకు అల్లరి చేస్తూనే ఉంటాడు. "అన్నాయ్! నాన్నకు జ్వరంగాఉంది. అల్లరి చేయకూడదు." అని వెంకును మందలించేది చిట్టి. వయస్సులో చిన్నదైనా, నాన్నకి జ్వరంగాఉంది కాబట్టి సరిపోయిందిగాని యిటువంటి పెద్దరికంమాటలు యింకెప్పుడైనా చిట్టి నోటినుంచి వస్తే నాలుగు కొట్టి తన పెద్దరికం వెలగబెట్టుకొని యింట్లోంచి వెళ్ళిపోయేవాడే వెంకు.

* * * *

అమ్మపోయి ఆరేళ్ళయింది. పగలల్లా ఆఫీసులో పనిచేసే ఏవో నాలుగుడబ్బులు సంపాదించే నాన్న మంచం పట్టాడు. నాన్న … స్తాగా పనిచే… …రాలు ప్రభుత్వానికి తన శక్తివంచన లేకుండా సేవచేశాడు. నాన్న ఏ రోజూ సాయంత్రం ఆరుగంటలకు రాగా చూడలేదు. పొద్దున ఎనిమిదిగంటలకు ఆఫీసుకు వెళ్ళి రాత్రి ఎనిమిదింటికి యింటికి తిరిగి వచ్చేవాడు. మధ్యాహ్నం పదకొండు గంటలకు భోజనానికి తప్ప ఆయన ఇంటికి వచ్చేవాడే కాదు. అన్నయ్య చదువుకోసం, మా సుఖంకోసం నాన్న తన సుఖాన్ని, ఆరోగ్యాన్ని మరచిపోయేవాడు. అన్నయ్య కాలేజీలో ఉండగా నాలుగుజతల లాబలూ చొక్కాలూ కొనిపంపాడు. తనుమాత్రం బుజాలు చిరిగిన చొక్కామీద మోచేతులు పికిలిన పాతకోటు వేసుకొని ఆఫీసుకు వెళ్ళేవాడు.

నాన్న అన్నిటికంటె నా విషయమై బెంగపెట్టుకొనేవాడు. "వయసు ఎదిగిన పిల్లను ఎంతకాలం యింట్లో పెట్టుకుంటావు?" అని తన బంధువులు' స్నేహితులు నాన్నని అడిగేవారట. నాన్నకు నా వివాహం చేయలేదనే విచారంకన్న అందరూ తనని వేలెత్తి చూపుతున్నారని అమితంగా బాధకలిగేది. నాన్నమాత్రం ఊరికే కూర్చోలేదుగా. అవకాశమున్నప్పుడల్లా తనకు తెలిసిన సంబంధాలకోసం కాళ్ళరిగిపొయ్యేటట్లు తిరిగేవాడు. ఆడపిల్ల వివాహమంటే వేలతో వ్యవహారం. తాతయ్య యిచ్చిన ఆస్థి నాలుగెకరాలూ యింతవరకు యీ యిల్లు గడవటానికే సరిపోయింది. అన్నయ్యను కొస్త పెద్దచదువు చదివించాలని తను నిత్యం కష్టపడి యింతవరకూ సాగిస్తూవచ్చాడు. నాకు 14 వ ఏడు వచ్చిందగ్గరనుంచీ నాన్న నా వివాహప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. పెళ్ళిచూపులకనివచ్చిన వాళ్ళ మర్యాదలకే యీ నాలుగేళ్ళలోను ఒక ఎకరం అమ్మవలసివచ్చింది. "అంతా చూసి వెళ్ళి "పిల్లనచ్చింది. డబ్బు విషయంలో మావాళ్లు నాలుగువేలకి తక్కువయితే ఒప్పుకోనంటున్నారు" అని ఒక కార్డు వ్రాసేవాళ్లు. నాలుగువేలు! కనీసం నాలుగువందలైనా కట్నంరూపంలో యిచ్చుకోలేని పరిస్థితుల్లో నాలుగువేలు ఎక్కడినుంచి తీసుకవస్తాం? మా జీవితాలని శాశ్వత బానిసత్వానికి అంకితం చేయడానికి నిశ్చయించుకొన్నా నాలుగువేలు రావు. "నాన్నా! నా పెళ్ళివిషయంలో మీరు మీ ఆరోగ్యాన్ని అనవసరంగా చెడకొట్టుకుంటున్నారు. అయినప్పుడు అవుతుందిలే. మీరేమీ చింతపెట్టుకోకండి" అన్నాను. "అంతేనమ్మా. అంతేలే. ఎంత ప్రయత్నిస్తే ఏం లాభం? ఘటన వచ్చినప్పుడే

కోరుంటే నువ్వు నా రెండో కొడుకు వనుకుంటాను. ఇంత వరకు నీకు చదువులేకుండా చేశాను. నీ వివాహ ప్రయత్నాలకు ఖర్చు పెట్టిన డబ్బుతో నీవీ పాటికి అన్నయ్యతో సమానంగా చదువుతూ ఉండేదానివి" అన్నారు. ఆ మాటలో ఆవేశం ఉంది. ప్రపంచం మీదే తనకు అసహ్యం కలిగినట్లుగా మాట్లాడారు.

అన్నయ్య కాలేజీలో చదువుకొనే రోజుల్లో నాకు ఉత్తరాలు రాస్తూండే వాడు. అమ్మలేని మమ్మల్ని అన్నయ్యే ఎంతో ఆదరంగా చూస్తూండేవాడు. "మనం నివసించేది ఒక మురికి కూపంలో. మన చుట్టూ ఉన్న సమాజం మనల్ని పరిహసిస్తుంది. దానికి మన పరిస్థితులతో సంబంధం లేదు. తన్న యినప పాదాల క్రింద అనేక మంది అమాయిక జీవులను నలిపివేసింది. దాని అడుపాజ్జల్లో నడిచే స్తోమతు మనకెవ్వరికీ లేదు. అల్లా నడవనివాళ్ళని నానా హింసలు పెడుతుంది. అది దాని కర్కశ స్వభావం. అది మనల్ని వెక్కిరిస్తుంది. మన సమాధులను మాచ్చిగాని సంతృప్తి జెంది వికటంగా నవ్వదు" అంటూ ఏవో వ్రాసేవాడు. మరీ కొత్తల్లో ఆ మాటలు నా కర్థమయ్యేవికావు. అన్నయ్య శెలవలకు వచ్చినపుడు నేనూ అన్నయ్యా కాలవగట్టుకు షికారుకు వెళ్లేవాళ్ళం. ఎన్నెన్నో అనుభవాలు, చుట్టూ ఉండే వ్యక్తుల మనస్తత్వాలు, సమాజపు పరిస్థితులు నాకు చెప్పేవాడు. నిజానికి అన్నయ్య చెప్తూన్న ప్రతి విషయాన్ని మా పరిస్థితులకు అన్వయించుకొనేదాన్ని. ప్రపంచం అంటే ఏమిటో నాకు అన్నయ్య కళ్ళకు కట్టినట్టు చూపించాడు. అన్నయ్య అందరిలాగా ఉండడు. అన్నయ్యలో ఒక ప్రత్యేకత ఉంది. అన్నయ్యలో ఏవో నిగూఢంగా దాగిఉన్న భావాలూ, వాటిని సాధించాలనే తీరని వాంఛా కనబడుతూ ఉండేవి. అన్నయ్య తన వయసులో ఉండే ఏ కాలేజీ స్టూడెంటులా ఏ వ్యక్తినీ గేలిచేయడు. కనీసం ఆటలకైనా వెళ్ళేవాడు కాదు. ఎప్పుడూ ఏదో పుస్తకాలు చదువుతూ ఉంటాడు నాన్న. అన్నయ్య యింటికి వచ్చినప్పుడల్లా నాన్నతో ఏవేవో విషయాలు చర్చిస్తూ ఉండేవాడు. అన్నయ్య చెప్పినవల్లా శ్రద్ధగా విని "నువ్వు యింకా కుర్రకుంకవు. అనుభవం లేకుండా మాట్లాడుతున్నావు. పెద్దవాడిని నేనున్నాగా నేను చూసుకొంటాలే" అని సమాధానమిచ్చి అన్నయ్యని యింక మాట్లాడకుండా చేసేవాడు.

నాన్న యింటిదగ్గరనుంచి ఎంతపంపినా అన్నయ్య మళ్ళీ డబ్బు కావాలని అడిగేవాడు కాదు. అన్నయ్యకి యింటిపరిస్థితులు తెలుసు. నాన్నమాత్రం వాడికి సరిపడ్డ డబ్బు పంపలేకపోతున్నానని బాధపడేవాడు. బాధపడిమాత్రం తను చేసేదేముంది కనుక? అన్నయ్యవద్దనుంచి డబ్బుకోసం ఏవిధమైన జవాబు రాకపోవడంచేత నాన్న కొంత తృప్తిపడేవాడు. అయినా అన్నయ్య ఎల్లా సరిపెట్టుకొంటున్నాడా అనిమాత్రం నాన్నకు సందేహం కలుగకపోలేదు. ఏదో విధంగా సమాధానపరచుకొనేవాడు. అన్నయ్య తరచు కాలేజీనుంచి నాకు పుస్తకాలు పిల్లలకి బొమ్మలూ పంపిస్తూ ఉండేవాడు. నాన్న యీ విషయం చూస్తూ చూడనట్టుగా ఊరుకొనేవాడు. అన్నయ్య మంచి మార్కులు తెచ్చుకుంటున్నాడు. అన్నయ్య చదువు విషయమై నాన్నకు ఏ సందేహమూ లేదు. అన్నయ్యను నాన్న పెద్ద చదువు చదివించాలని అనుకొన్నాడు. తనలాగా గుమాస్తాగా చేరి, అభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని చంపుకొన్న వ్యక్తిలా అన్నయ్యని తయారుచేయకూడదనుకొన్నాడు. అందుకోసం తన శక్తికి మించిన పనిచేసేవాడు.

నాన్నకు పెన్షను తీసుకొనే రోజు దగ్గరపడుతోందనే ఆరాటం ఎక్కువైంది. యిప్పటి ఈ జీతంతోనే యిల్లు గడవటం కష్టంగా ఉంటే రేపటినుండి వచ్చే సగం జీతంతో రోజులెల్లా గడుస్తయో అర్థంకాకుండా ఉంది.



అనుకొన్నంతసేపు పట్టలేదు. ఆరోజూ వచ్చింది. తను వృద్ధుడైనా తన కర్తవ్యాన్ని శ్రద్ధతో నిర్వర్తిస్తాను; తననా ఉద్యోగంలో ఉంచమని ప్రభుత్వాన్ని అర్థించాడు. నాన్న దృష్టిలో మేము, మా భావి ఆనందం మాత్రమే ఉన్నాయి. అందుకోసం తను నిరంతర శ్రమచేస్తాడు. మానవులజీవితాలపై వ్యాపారం చేసే ప్రభుత్వం నాన్న ఆశల్ని మొదలంట త్రుంచింది. ప్రభుత్వదృష్టి పెన్షన్ తీసుకొన్న ఉద్యోగస్తులకు జీతంతోపాటు శక్తిసామర్థ్యాలు, సంసారాలు తగ్గాలని కాబోలు. జీవితాలకు హామీ యివ్వలేని ప్రభుత్వాలనుండి అంతకుమించిఆశించలేం. నాన్నకి భావి అంతా శూన్యంగా గోచరించింది. మాకోసం ఆ అర్ధజీతమైనా పూడ్చడానికి ఏదైనా ఉద్యోగం చేయాలి. అందుకోసం ఊరంతాతిరిగాడు. చివరికి నాలుగు దుకాణాలలో పద్దులు వ్రాసేందుకు ఒప్పుకొన్నాడు.

వార్ధక్యం వచ్చిందేమో నాన్న ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని మంచం పట్టాడు. అన్నయ్యకు డబ్బు పంపించలేక పోతున్నాడు. అయినా అన్నయ్యవద్ద నుండి డబ్బు పంపమని ఒక్క ఉత్తరం కూడా రాలేదు. నాన్నకి ఆ రోజున ఆయాసం ఎక్కువైంది. ఇంట్లో మగ దిక్కు ఎవరూ లేరు. తప్పని సరిగా అన్నయ్యను యింటికి రమ్మని జాబు వ్రాయక తప్పలేదు. అన్నయ్య పెద్ద పరీక్షలు సరిగా పదిహేనురోజులున్నాయి. అన్నయ్యకు ఏంచేయాలో తెలియలేదు. నాన్న జబ్బుతో పడిపోతే యిల్లు చూచేదెవరు? అందుకోసం అతి కష్టంమీద యింటికి వచ్చాడు. నాన్నను చూసేసరికి అన్నయ్య ఒక్కసారిగా కూలిపోయాడు. నాన్నతో ఆయాసం మార్చింది. చిక్కి శల్యమైపోయాడు.

“నాన్నా” అని ఒక్కసారి నాన్నని కౌగలించుకొన్నాడు. అన్నయ్యకూడా చిక్కి ఆనవాలు కట్టలేనంతగా మారిపోయాడు. నాన్న అన్నయ్య తలనిమిరి కళ్ళవెంబడి నీళ్లు కారుస్తూ అన్నాడు. “నీమీద ఎన్నో ఆశలు పెట్టుకొని యింత వరకు జీవితాన్ని గడుపుకువచ్చాను. నా ప్రయత్నం నేను చేశాను. కాని లాభం లేకపోయింది. కనీసం నీకు సరైన విద్య అయినా చెప్పించలేని దౌర్భాగ్యుడ నయ్యాను. నువ్వునన్ను డబ్బుకోసంకూడా బాధ పెట్టలేదు. అయినా ఆ మాత్రంకూడా సహాయం చేయలేని నిర్భాగ్యుడనయ్యాను. నా నరాలు ‘పనిచెయ్యము’ అని అన్నంత వరకు నీకోసం, నీ చెల్లెళ్ళకోసం, నీ తమ్ముడికోసం కష్టపడ్డాను. అయినా యీనాడు కాలు కదపలేని స్థితివచ్చింది. నీ చదువు ఆఖరి రోజులలోనే యీ అవాంతరం వచ్చిపడింది. నిన్ను చదువు మాని యీ యింటి బాధ్యత తీసుకోమని చెప్పవలసివచ్చినందుకుసిగ్గుపడుతున్నాను. అయినా తప్పనిసరి అయింది. రేపటినుండీ నువ్వేదైనా ఉద్యోగంలో ప్రవేశించి నీ చెల్లెళ్ళని తమ్ముళ్లని పోషించాలసి ఉంటుంది.” అని ఒక నిట్టూర్పు విడిచాడు. అన్నయ్యముఖం గంభీరమయింది.

ఉద్యోగంకోసం అన్నయ్య కాలుగాలిన పిల్లిలా ఊరంతా తిరిగాడు. తను ఇంటర్ ప్యాసయానన్నాడు. గుమాస్తాగాకూడా పనిచేస్తానన్నాడు. ఈ నిరుద్యోగపు రోజుల్లో ఉద్యోగా లెక్కడ దొరుకుతాయి? తనకంటే ఎక్కువ చదివినవాళ్లు, ఊహించలేని నికృష్టజీవితం గడుపుతున్నారు. S. S. L. C క్వాలిఫికేషన్ చాలు నన్న ఉద్యోగాలకు ఎం. ఏ. లు బి. ఏ. లు ఒకరిమీద ఒకరు పోటీగా వస్తున్న యీ రోజులలో బి. యే. మొదటి సంవత్సరం చదువుతూ మానేసిన అన్నయ్యకు ఉద్యోగం దొరకమంటె ఎల్లా దొరుకుతుంది? అన్నయ్య, అన్నయ్యలోని ప్రతిభ కాదు వాళ్ళకి కావలసింది. కూడికలు కూడ గలిగిన, రెండు కాళ్ళూ, రెండు చేతులూ గల ఏ తోలు యంత్రమైనా సరే తక్కువ ఖరీదులో పనిచెయ్యాలి. అంతే. అన్నయ్య ఉద్యోగం కోసం తిరిగి విసిగెత్తిపోయాడు. జీవితాన్ని చవిచూడనియ్యని యీ మురికి ఉద్యోగా చేయకూడదనుకొన్నాడు. కాని నాకోసం, నాన్నకోసం, చిట్టికోసం, వెంకుకోసం అన్నయ్య ఏ ఉద్యోగమైనా చేయాలి. తప్పదు.

అన్నయ్య ప్రోత్సాహంపైన యింగ్లీషు, హిందీ యింటివద్దనే నేర్చుకొన్నాను. నేను కూడాఏదైనా ట్యూషన్లు చెప్పి ఇల్లు గడవటానికి కొంత సాయపడదామనుకొన్నాను. కాని నాన్న అడ్డు పెట్టాడు. “మనవంశంలో ఆడవాళ్ళు గుమ్మందాటి ఎరగరు. నువ్వు నా వంశగౌరవం నిలబెట్టాలి. వంశ మర్యాదకోసం అవసరమైతే అర్థాకలితో నైనా బతుకుదాం కాని నీవు గడపదాటడానికి వీలులేదు” అని శాసించారు. యిటువంటి విషయాలపైనే నాన్నకి అన్నయ్యకి మనుపల్లా అభిప్రాయభేదాలు వచ్చేవి. “అర్ధాకలితో మనుష్యులను చావనిచ్చే వంశగౌరవం మన కక్కరలేదు. అయినా పరిస్థితులు మారాయి. తాతయ్యాతత

ఒక గంటలో యేర్పడును
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. నిరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును రు. 2-8-0
మదన మంజరి ఫార్మసీ
184, చైనా బజారురోడ్డు, మద్రాసు.
బెజవాడ—శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కు రోడ్డు, రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడు. నెల్లూరు ఆర్యన్ ఫార్మసీ.

నపుంసకతైలం
అంగ నరములు బలహీనతచెంది చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.
1సీసా రూ.10/కల్దార్లు వి.పి.రూ 1-0-0.
ఆర్డరుతో రు 1/- పంపవలెను.
డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్స్,
హైద్రాబాద్, దక్కన్.

వైబ్రా
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రా మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.
రు 2-8-0
KL
కృష్ణా లేబరేటరి
★ బెజవాడ ★

...కరాలు ఉండేవి. వాళ్ళు మనలా తిండికోసం ఉద్యోగాలు చేయలేదు. బతుకుకోసం చదువులు చదవలేదు. కాబట్టి వాళ్ళ ఆడవాళ్ళు యిల్లు కదలవలసిన అవసరం లేకపోయింది. అందుకనే వాళ్లు వంశమర్యాదని బంగారపు పెట్టెలో పెట్టి దించేవాళ్లు. నీవరకూ వచ్చేసరికి ఏమీ మిగలలేదు. వంశమర్యాదలకోసం జీవితాలను ఆహుతి చేయడం ఏమంత తెలివైన పని" అని అన్నయ్య అందుకొనేవాడు. అన్నయ్య నిజమే చెప్పాడు. కాని నాన్న వాడి మాటలు లెక్క చేసేవాడు కాదు. తను యీ యింటికి పెద్ద. తనమాట చెల్లాలి అనేవాడు. జబ్బుతో ఉన్న నాన్నతో వివాదం పెట్టుకొని అనవసరంగా ఆయన మనసు నొప్పించడం యిష్టంలేక అన్నయ్య

ఉద్యోగం దొరకలేదు. ఏం చేయాలో తోచలేదు. ఇంతలోనే చిట్టి "అన్నయ్యా! ఆకలేస్తోంది అన్నం పెట్టవ్!" అంటూ వచ్చింది. ఆ మాట అన్నయ్యను కలతపెట్టింది. తను ఉద్యోగం లేకుండా కూర్చుంటే తనచిట్టి చెల్లెలు "అన్నాయ్! ఆకలేస్తోంది. తినేందుకేదైనా కొంచెం పెట్టవూ?" అని జాలిగా ఊపిరిలేని చూపులతో తనని అడిగినట్లనిపించింది. అన్నయ్య ఒక్కసారిగా అదిరిపడ్డాడు. "తన చెల్లెళ్లు ఆకలితో అహుతవడానికి వీలులేదు. నాశరీరంలో ప్రాణముండగా నాచిట్టి చెల్లెళ్ళనీ, తమ్ముడినీ ఆకలితో చావనీను" అనుకున్నాడు. చిట్టి ఎత్తుకొని ముద్దుపెట్టుకొని తన జేబులో ఉన్న కానీ యిచ్చాడు.

మళ్లీ బయలుదేరాడు ఉద్యోగంకోసం సాయంత్రం యింటికొచ్చి నాన్నతో అన్నాడు. "నాన్నా! తాలూకా ఆఫీసులో గుమాస్తా ఉద్యోగం ఖాళీ ఉందట. టెంపరరీ ఉద్యోగమట. అదైనా హెడ్ గుమాస్తాగారబ్బాయిని కాబట్టి యిస్తామన్నారు నా చదువుని బట్టికాదుట. కారణం అదే గుమాస్తాపనికి *M. A.* పాసయిన నిరుద్యోగికూడా అప్లికేషను పెట్టాట్ట. రేపటినుండే డ్యూటీలో జాయిన్ అవుతాను" అని అన్నయ్య చెప్పేసరికి ఆనందించవలసిన నాన్న ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ ఉండిపోయాడు. ముప్పయి సంవత్సరాలకు పూర్వం తాను ఈ ఉద్యోగంలో ప్రవేశించి రాత్రి పగలు కష్టించినా ఏ మెప్పూ లేకపోగా అధికార్ల చీవాట్లకు లోనైన దృశ్యం కళ్లకుకట్టింది. గుమాస్తాలు మనుష్యులు కాదనేభావంతో పై అధికారులు, ప్రవర్తిస్తారు. వాళ్ళకి వ్యక్తిత్వం ఉందనే విషయాన్ని మరచిపోతారు. ఎవరైనా ఆత్మ గౌరవానికి పెనుగులాడారా అంటే అంతటితో వాళ్ల ఉద్యోగానికి స్వస్తి చెప్పబడుతుంది. మొదట్లో ఆ తిట్లు యీసడింపులు తన మనస్సును చాల బాధపెట్టేవి. వెధవ ఉద్యోగం చేయకపోతే నేం అనుకొనేవాడు. కాని అమ్మకోసం, మా కోసం ఉద్యోగాన్ని చేయవలసివచ్చేది. అందుచేత ఎన్ని తిట్లైనా భరించేవాడు. ఆ తిట్లు నిత్యం ఉంటూ ఉండేవే కనుక, తిట్టినా ఏమీ చలించనట్లుగా తయారయింది నాన్న హృదయం.

నాన్న కళ్లమ్మట నీళ్లుతిరిగాయి, తన గుమాస్తాజీవితపు అనుభవాలన్ని జ్ఞప్తికి వచ్చేసరికి. "ఏమిటి నాన్నా ఆలోచిస్తున్నారు" అన్నాడు అన్నయ్య. కళ్లల్లో నీళ్ళు కళ్ళల్లోనే యింకించుకుంటూ "బి.ఎ చదివినా నీకు కూడా యీ తాలూకా గుమాస్తా ఉద్యోగం తప్పలేదు. నీ తండ్రి నిన్ను అంతకంటె పెద్దవాడినిగా తయారుచేయలేకపోయాడు. నువ్వు మాత్రం ఉద్యోగం చేసేటప్పుడు నీకుఆత్మ ఉన్నదనే విషయాన్ని మరచిపో. లేకపోతే ఆ నాలుగురాళ్ళూ రావడం కష్టం." అన్నాడు.

"అదేమిటి నాన్నా మీకు మతిపోయిందా అవేంమాటలు. నావ్యక్తిత్వాన్ని కించపరచనిచ్చే పనులేవీ చేయనులెండి. వాళ్లు మాత్రం మనుష్యులు కారా? మనలాంటి హృదయాలే వాళ్ళకీ ఉంటాయి. అటువంటప్పుడు విభేదాలెందుకు వస్తాయి" అన్నాడు ఉద్యోగానుభవం లేని అన్నయ్య.

"అలా కాదు. ఆ హోదాలోకి వచ్చిన ప్రతివాళ్ల హృదయాలూ రాళ్ళకంటె కర్కశంగా తయారవుతాయి. వాళ్లకి ఆప్తులు సన్నిహితులు అనే వ్యత్యాసం ఉండదు. ఎప్పుడూ వాళ్లు వాళ్ళ హోదాలే తప్ప" అని అన్నయ్యను ఉద్యోగంలో చేరమని పంపాడు నాన్న.

టెలిగ్రాం: *PARIVARTAN*

రు. 58,905

రిజిస్టర్డు నెం. 5025

అన్నీ సరియైన 21 బహుమతులకు పంచిపెట్టబడును.

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి

అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	2805 లు
మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	805 లు
మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	55 లు
a, b or a, c సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	25 లు

a	*b*		
c			

ఇచ్చట చూపిన చదరంలో 9 నుండి 24 వరకు అంకెలు వాడి నిలువుగగాని, అడ్డముగగాని, అయిమూలలుగాని ఎటు కూడినను మొత్తం 66 వచ్చునట్లు చేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 26-8-52. ఫలితము 6-9-52

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీ రు. 1/-;

4 ఎంట్రీలు రు. 3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టు రు. 5/-లు

గతపోటీ ఫలితం

10	8	23	21
20	22	11	9
19	17	12	14
13	15	16	18

మొత్తం 62

రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటుచేసిన సీల్డుసొల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సొల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. పై బహుమతి మొత్తము రు. 58,905/-లు మాకు చేరిన అంతా సరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును, కాని గ్యారంటి చేయబడిన బహుమతులు మారవు. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను. మా నేజరు తీర్పు ఖాయముగాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి.

Maya Distributors(43)Reged. P. B. 73 A.558, Chandni Chowk Delhi

అన్నయ్య మొదట్లో పదకొండు గంటలకి ఆఫీసుకెళ్ళేవాడు. తనతోటి గుమాస్తాలందరినీ ఒకసారి చూశాడు. ఎవరిమొహాల్లోను ఆనందం కనబడలేదు. తనని జీవంలేని చిరునవ్వులతో ఆహ్వానించారు. ఆ నవ్వుల్లో జీవితం మీద విరక్తి కనబడేది. అంతా బతుకుతున్నారు కాబట్టి మేమూ బతుకుతున్నాం అన్నట్టుండేవారు. తన జీవితంలో ఏదో సాధిద్దామనుకొన్న అన్నయ్య వీళ్ళందర్నీ చూసేసరికి తనుకూడా యిల్లా తయారవుతానేమోనని భయపడ్డాడు. మళ్ళీ తనలో తనే సమాధానపడ్డాడు. ఏ పరిస్థితులలోనూ తను అల్లా తయారవకూడదనుకొన్నాడు. వాళ్ళకీ తనకీ కొంత వ్యత్యాసముందనుకొన్నాడు. అవకాశముంటే తను వాళ్ళందరికీ ఎల్లా జీవించాలో తెలియజెప్పాలనుకొన్నాడు. పనిలో ప్రవేశించి సరిగ్గా వారంరోజులైందో లేదో పరిస్థితులకు తాను బానిసవుతున్నట్లు గ్రహించాడు. ఆఫీసులో ఆరుగంటలు శ్రద్ధతో పనిచేసి మిగిలిన సమయంలో ఏవేవో చదవాలనుకొన్నాడు. నలుగురు గుమాస్తాలు చేయదగ్గపని తనొక్కడు చేయవలసివస్తోంది. అందుకోసం ఉదయం సాయంత్రంకూడా ఆఫీసులోనే ఉండి పనిచేసేవాడు. ఒక్కొక్కప్పుడు రాత్రుల్లుకూడా ఆఫీసుకి వెళ్ళి పనిచేసేవాడు. అయినా పని తరగటంలేదు. "యింకో గుమాస్తాను వెయ్యండి" అని అడిగాడు అన్నయ్య. "నువ్వు శ్రద్ధగా పనిచేస్తే యింకో గుమాస్తా అవసరంలేదు. యింకో గుమాస్తాను పెట్టేందుకు ప్రొవిజన్ (*Provision*) లేదు" అన్నారు పై ఆఫీసరు. ఇంతకంటే శ్రద్ధగా పనిచేయడమంటే ఏమిటో అన్నయ్యకు అర్థంకాలేదు. ఇంత కష్టపడి పనిచేసినా యింకా శ్రద్ధగా పనిచెయ్యటం లేదంటే అన్నయ్య వ్యక్తిత్వానికి కొంత దెబ్బ తగిలింది. తను గుమాస్తా అన్నమాట జ్ఞప్తికి వచ్చేసరికి యింక ఏ మాటా చెప్పకుండా వచ్చేసి తనపని తను చూసుకోవడం మొదలెట్టాడు. అన్నయ్యబుర్ర వేడెక్కిపోయింది. ఏవేవో ఆలోచనలు అన్నయ్య మెదడులో మెదిలినాయి. నాన్న చెప్పిన మాటలు జ్ఞప్తికివచ్చాయి. "అరవైఏడు రూపాయల జీతంతో రాత్రి పగలు పనిచేయించుకొనేందుకు వీలుంటుంది గాని యింకో గుమాస్తాను వేసేందుకు *Provision* లేదుకాబోలు" అనిఅందామనుకొన్నాడు. అల్లా అంటే దాని పర్యవసానం ఏమవుతుందో తెలుసు. తను అనదలచుకొన్న మాటలు తన నోట్లోనే అంతరింపజేసుకొన్నాడు. పని ఎక్కువైనా పనికితగ్గ గుమాస్తాలను ప్రభుత్వం నియమించలేదు. యంత్రానికైనా కొంత విశ్రాంతి అవసరం. ఆ విశ్రాంతి లేకపోతే యంత్రాలు పాడవుతాయని యజమాని వాటికి తగు విరామం ఇస్తాడు. యంత్రం పాడయితే తను దానిపై పెట్టిన పెట్టుబడికి నష్టం వస్తుంది. మనుష్యులు యంత్రాలకన్న నికృష్టజీవులు. ఈ తోలుయంత్రాలపై ఎవరూ పెట్టుబడి పెట్టనక్కరలేదు. ఈ తోలుయంత్రాల బాగోగులతో వాళ్ళకి సంబంధంలేదు. ఈ యంత్రం మూలపడితే పెట్టుబడి అక్కరలేకుండా ఇంకో యంత్రం పోటీబడి ఆ స్థానం ఆక్రమించుకుంటుంది. మనిషి విలువ యినుపముక్కకన్న హీనం.

అన్నయ్య ఉద్యోగంలో ప్రవేశించిన దగ్గరనుంచి మాతో సరిగ్గా మాట్లాడేందుకే అవకాశం లేదు. మునపట్లా మమ్మల్ని షికారుకు తీసుకువెళ్ళటం లేదు. ఏమాత్రమవకాశమున్నా ఆఫీసుకే వెళతాడు. మునుపటి అన్నయ్యకి యివాళటి అన్నయ్యకి చాలా వ్యత్యాసం ఉంది. చిట్టి దగ్గరకు వస్తే ఎంతో ఆప్యాయంగా ముద్దుపెట్టుకొనే అన్నయ్య చిట్టి మాట్లాడితేనే విసుక్కుంటున్నాడు. బిక్కమొహం వేసుకొని చిట్టి దూరంగా పోతుంది. అన్నయ్య దగ్గరకు రావడానికే భయపడుతోంది. మళ్లీ తన తప్పు గ్రహించి చిట్టిని బుజ్జగించి పంపుతున్నాడు. ఆ బుజ్జగింపులో పూర్వపు సహజత్వం లేదు. విసుక్కోకుండా ఉండాలనుకొంటాడు. అయినా తనకు తెలియకుండానే విసుక్కోక తప్పటం లేదు. ఆఫీసులో పనిచేసి వచ్చిన అన్నయ్యకు ఏ మాట మాట్లాడినా విసుగ్గానే కనబడుతోంది.

నాన్న జబ్బు ఎక్కువౌతోంది. నాన్న పెన్షను, అన్నయ్య జీతం యిల్లు గడిచేందుకు చాలటం లేదు. నాన్న మందులకే నెలకు వంద రూపాయలు పైగా అవుతోంది. అన్నయ్య తెచ్చే జీతం చాలటం లేదు. అందుచేత రాత్రుల్లు కూడా ఎక్కడికో వెళ్లి పనిచేసి యింకో ఏభై రూపాయలు సంపాదిస్తున్నాడు. రోజూ రాత్రి పన్నెండుకు, ఒంటి గంటకు యింటికి వచ్చేవాడు. అన్నయ్య ఆరోగ్యం దెబ్బతింటోంది. ఇరవై రెండు సంవత్సరాల అన్నయ్యకు అప్పుడే ముసలితనం వచ్చింది.

(55-వ పేజీ)

రు 1000 బహు...
లెపర్సీ క్యూర్
(రిజిష్టర్డు)
కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు
గ్యారంటీ చికిత్స.
అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.
లక్ష్మీ అండ్ కో
(రిజిష్టర్డు)
H. O. వాల్తేరు, ఆర్. యస్.
బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే, మదరాసు.
గాంధినగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc.

రత్నపురుషవేషం
సువర్ణము, బ్యాష్టియములు కలిపి తయారుచేయబడినది శుక్లనష్టము, గుండెదడ, నరముల బలహీనము అతిమూత్రము మొ॥ మేహ వ్యాధులను హరించును. బలమును, కాంతిని, ధాతుపుష్టిని, యిచ్చును అనేక యోగ్యతా పత్రములు కలవు డబ్బా రు 3-12-0, వి. పి. 0-14-0.
ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.

కుట్టుపని స్వబోధిని (తెలుగు)
Self Tailoring and Cutting Teacher"
కొత్త పద్ధతిలో కత్తిరించి కుట్టు పావనులు గలది. ప్రతి దర్జీవారికి, స్త్రీలకు ముఖ్యము. 96 పేజీలు 42 పటములుగల పుస్తకము అ. 12 పోస్టుఖర్చులు అ. 7. మహారాజ పుస్తకశాల అరుణాచలమొదలి వీధి, 26 బీటు, మద్రాసు.

చదవండి! తెనుగు వార & మాసపత్రిక!
జయభారత్
ఎడిటర్:-చక్రవర్తి వేణుగోపాలరావు
జాంబాగ్, హైద్రాబాదు-ద-1.

ఆహంతి

(17-వ పేజీ తరువాయి)

జీవితాన్నిగురించి అన్నయ్యా కలలు కన్నాడు. కలలన్నీ కల్లలయాయి. మా కోసం అన్నయ్యా అన్ని కష్టాలను జీవం లేని చిరునవ్వుతో ఎదుర్కొంటున్నాడు.

అన్నయ్యా మధ్య మధ్య దగ్గటం మొదలు పెట్టాడు. "అన్నయ్యా! నీకు దగ్గు వస్తోంది డాక్టరుకు చూపించు" అన్నా. "ఇంత మంది రోగుల్ని డాక్టరుకు చూపించేందుకు మనం ఏమంత ఆర్థికస్తోమతు గలవాళ్లమని? ఏం లేదు. జలుబు చేసి రొంప, దగ్గు వచ్చిందిలే. అదే పోతుంది. నువ్వేమీ బెంగపెట్టుకోకు" అన్నాడు.

అన్నయ్యా సన్నగా చిక్కిపోయాడు. అన్నయ్యకళ్ళలో జీవం లేదు. ఎండిపోయిన గుండెలు, లోతుకుపోయిన కళ్లు, అన్నయ్యాను చూస్తుంటే భయమేసేటున్నాడు. ఎప్పుడూ నన్ను కేకలేసేవాడు కాదు. నేనంటే అన్నయ్యకు అమితమైన ప్రేమ. ఈ దగ్గు వచ్చినదగ్గరనుంచి నన్ను కూడా విసుక్కోవడం మొదలెట్టాడు. అన్నయ్యకు అనవసరంగా బాధ కలిగించడమెందుకని దూరంగా నే ఉంటూ వచ్చాను. నేను దూరంగా ఉంటున్నకొద్దీ అన్నయ్యకు లోలోపల బాధపడేవాడు.

నాన్న జబ్బు మరీ ఎక్కువైంది. డాక్టరు అప్పుడే నాలుగైదుసార్లు వచ్చి వెళ్ళాడు. దగ్గు ఆయాసంతోటి నాన్న గిలగిల కొట్టుకుంటున్నాడు. నాన్న బాధ చూడలేక పిల్లలిద్దరూ గొల్లుమన్నారు. నాకు కళ్లలో నీళ్ళు తిరిగాయి. అన్నయ్యా మాత్రం అలాగే శిలాప్రతిమలా నుంచొని చూస్తున్నాడు.

నాన్న దగ్గుతెర కొంచెం తగ్గింది. మమ్మల్ని దగ్గరకు రమ్మని సైగచేశాడు. యిద్దరం దగ్గరకు వెళ్లాం. పిల్లలు నాన్న తలప్రక్క కూర్చొన్నారు. నాన్న బతికే సూచనలు కనబడలేదు. మా కళ్ళలోకి చూస్తూ "మిమ్మల్ని దిక్కులేని వాళ్ళనిచేసి వెళ్లిపోతున్నా. మీ నాన్న జమీందారు కాడుమిమ్మల్ని సుఖపెట్టేందుకు. బతుకు కోసం బతికిన ఒక గుమాస్తా మీ నాన్న. యీపసికూనల్నిమాత్రం కొస్త పెంచి పెద్ద వాళ్ళని చెయ్యండి. మీరే...వీ...ళ్ల...కి" అంటూ ఏమిటో చెప్పబోయాడు. మిగిలిన మాటలు నోట్లోనే గొణగొణమన్నాయి. పైకి రాలేదు. దగ్గుతెర వచ్చింది. ఈ దగ్గు ఆగడం నాన్న చూపు నిలిచిపోవడం రెండూ ఒక్కసారిగానే జరిగాయి. యిల్లంతా ఒక్కసారి గొల్లుమంది.

అన్నయ్యా మాత్రం ఏమీ చలించలేదు. అలానే చూస్తూఉండిపోయాడు. మమ్మల్ని ఓదార్చేందుకు కూడా ప్రయత్నించలేదు. అన్నయ్యకు మతిచలించిందేమోనని భయపడ్డాను.

"త్వరలోనే చచ్చాడు నాన్న. బ్రతికిపోయా" అన్నాడు అన్నయ్యా. నాకు కోపం వచ్చింది. "యివేం మాటలన్నాయ్! ఎవరేనా వింటే ఏమనుకొంటారు?" అన్నాను.

"నాన్న జబ్బుతో బ్రతికున్నంత కాలం మనం ఏం సుఖపడ్డాం? ఆయన కెట్లా ఉందోనని ఎంత బాధపడ్డాం? ఆయన పెన్షన్ కాక మన సంపాదనలోది కూడా పెట్టినా ఆయన మందులకోసం సరిపోలేదు" అన్నాడు. దారిద్ర్యం ఎంతెంత మాటలైనా అనిపిస్తుంది. బంధుత్వాలూ, ప్రేమలు, అనురాగాలూ నాశనమవుతాయి. అన్నయ్యా నాన్న శవాన్ని కిరాయి వాహకుల సహాయంతో తీసుకెళ్ళి, ఆయన పెన్షన్ డబ్బులలో మిగిలిన డబ్బులతో కొన్న పుల్లలతో దహనంచేశాడు. దహనం అయినతర్వాత ఆ చితి దగ్గరనే శూన్యపు దృక్కులతో ఒక అరగంట కూర్చొని యింటికి వచ్చాడు.

ఇప్పుడు మాకు అమ్మానాన్నా అన్నయ్యే అయ్యాడు. "మిమ్మల్ని నేను ఆకలితో చావనీను. నాకంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పనిచేసి పోషిస్తా. నాలాగా వెంకును గుమాస్తాగా తయారుచేయను. వెంకును పెద్దచదువు చదివిస్తా. చిట్టిని డాక్టరు చేస్తా. వాళ్లకి పేదరికం అంటే ఏమిటో తెలియజేయనీను. వాళ్ళకు కష్టాలు అంటనీయను. వాళ్ల సుఖంకోసం అవసరమైతే యిరవైనాల్గు గంటలూ పనిచేస్తా" అన్నాడు అన్నయ్యా.

నాన్నపోయి నెల్లాళ్ళయింది. రోజూ రాత్రిళ్లు ఒంటిగంటకు యింటికి వస్తున్నాడు అన్నయ్యా. రాత్రిళ్లు తాను ఏ పని చేస్తున్నదీ మా కెవళ్లకీ చెప్పటంలేదు.

ఒకరోజు రాత్రి అన్నయ్యా యింటికి తూలిపోతూ వచ్చాడు. వెంటనే పట్టుకొన్నా. అన్నయ్యాను పట్టుకుని లోపలకు తీసుకువెళ్లాను. అన్నయ్యా తల నా ఒళ్ళో పెట్టుకొని ముఖంతడిగుడ్డతో తుడుస్తున్నా. కొంచెం సేపటికి తేరుకొని నాముఖంలోకి చూశాడు. ఏదో విషయాన్ని దాచాలని ప్రయత్నం చేస్తున్నట్టుగా కనపడింది అన్నయ్యాముఖం. ఆ గుడ్డి వెలుగులో అన్నయ్యా చేతిలో ఉన్న ఎర్రగుడ్డ తీసుకొన్నా. తడిగాకూడా ఉంది. ఆ గుడ్డ నాకు కనపడకుండా ఉంచాలని ప్రయత్నంచేశాడు. అది ఎర్రగుడ్డకాదు. రక్తం అంటిన జేబురుమాలు. నాగుండె లాగిపోయినంత పనైంది. లైటు తీసుకొని వచ్చి అన్నయ్యాముఖంలోకి చూశా. నోటినుంచి బుగ్గలమీదుగా ఎర్రని రక్తపుమరక కనపడింది. భయంతో శరీరం కంపించింది. కెవ్వుమని కేక నానోటినుండి అప్రయత్నంగా రాబోయింది. నిద్రపోతున్న పిల్లలు భయపడపోతారని నా



32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి
(రిజిష్టర్డు)
కుష్ఠు, బొల్లి, సుఖరోగోది
చికిత్సలకు నేడే సంప్రదించండి.
నకలుమందులు చూసి మోసపోకుడు.
అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీసు: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)
బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి
సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం
మొదలగు పట్టణములలో.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి

భయాన్ని నాలోనే దిగమింగుకొన్నా. అర్థంలేని చూపులతో అన్నయ్య నాకేసి చూశాడు

అన్నయ్య ఎముకల్లాఉన్న వేళ్ళతో నా ముంగురులను సరిచేస్తూ నా ముఖాన్ని తనచేతులలోకితీసుకొన్నాడు "చెల్లీ! నేను కూడా మిమ్మల్ని సుఖపెట్టలేకపోయాను. ఇంతకాలంనుంచి ఏ విషయం మీకు తెలియకుండా దాచాలనుకొన్నానో ఆ విషయం తెలియజేయవలసి వచ్చినందుకు విచారిస్తున్నా నా శరీరంలో ఉన్న శక్తి నంతనీ యజమానుల లాభాలకి, ప్రభుత్వ యంత్రం నడిచేందుకు ధారపోశా కనీసం మీ భవిష్యత్తైనా బాగుపడాలనే ఉద్దేశంతో అన్ని శ్రమలకు ఓర్చా అయినా లాభం లేకపోయింది. నాన్న నాకు కాలేజీలో ఉండగా పంపించే డబ్బు నాకు సరిపడేదికాదు అందుకోసం రాత్రులు సినిమాహాల్లో ఎక్కౌంట్లు చూస్తూ సంపాదించిన డబ్బుతో నా చదువు సాగించా ఆ అనుభవం మూలంగానే యిక్కడ సినిమాలో ట్రాన్సలేటరుగా పనిచేసి నెలకు ఏభైరూపాయలు సంపాదిస్తూ వచ్చా ఈ మూడేళ్ళు రాత్రులు సరియైన విశ్రాంతి లేకపోవడం మూలంగా ఆరోగ్యం దెబ్బతింది దగ్గు పట్టుకొని సుమారు ఆరునెలలయింది నా బాధను మీకు తెలియపరచి మిమ్మల్ని బాధపెట్టాలనుకోలేదు కాని ఈ దగ్గు తీవ్రరూపం ధరించి నన్ను అశక్తుణ్ణి చేస్తుందని ఏనాడూ అనుకోలేదు నేను చేస్తున్న టెంపరరీ ఉద్యోగానికి నాలుగురోజులక్రితమే స్వస్తివచనం చెప్పి నా స్థానంలో పెర్మనెంటు గుమాస్తాని వేశారు అయినా ఏదో పని ఉండి పోయిందని ఈ నాలుగు రోజులు ఆఫీసుకు వెళ్లాలసి వచ్చింది రెండురోజుల నుండి దగ్గు ఎక్కువై రక్తంకూడా రావడం మొదలుపెట్టింది మీ సున్నిత హృదయాలని బాధపెట్టడం యిష్టంలేక దూరంగా ఉంటూ వచ్చా కాని నా నరాలు నా స్వాధీనం తప్పబట్టి మీకు తెలియజేయవలసివచ్చింది బ్రతుకుతానని నాకు ఆశలేదు క్షయవచ్చిన వ్యక్తుల్లో బ్రతికినవాళ్ళు చాలా తక్కువ ఇటువంటివి మనకు రావలసినవి కావు ఎవళ్లో డబ్బున్నవాళ్లకి రావలసినవి ఈ జబ్బుతో నేను యీవేళ కాకపోతే రేపైనా అంతరించవలసిన వాడినే నువ్వే నీ తమ్ముడిని చెల్లెలిని పోషించవలసిన బాధ్యత తీసుకోవలసిఉంటుంది నాన్న వంశమర్యాద అంటూ తన జీవితాన్ని ఆహుతి చేశాడు నువ్వుమాత్రం పిల్లల భవిష్యత్తుకోసం నీ జీవిత ఆనందాన్ని త్యాగం చేయి" అని అంటూ ఉండగానే అన్నయ్యకు దగ్గు, దగ్గుతోపాటు ఎక్కువ రక్తం వచ్చాయి అన్నయ్య బాధనంతనీ తనలోనే అణుచుకొంటున్నాడు. "చెల్లీ, రోజులదాకా లేదు నా బ్రతుకు; నిమిషాలు గడవటంకూడా కష్టం. ఏదీ, జీవితంలో ఆనందాన్ని ఎరగని నీ ముఖాన్ని నాకు ఆఖరిసారిగా చూపించు" అని నన్ను దగ్గరగా తీసుకొన్నాడు. నా దుఃఖాన్ని దిగమింగలేకపోయాను నా కళ్ళనుండి వెలువడిన కన్నీళ్ళు అన్నయ్య చెక్కిలిమీద పడుతున్నాయి "అన్నయ్యా" అని ఒక్కసారిగా కౌగలించుకొన్నా "పిచ్చిపిల్లా! ఏడవ్వొచ్చా ఈ సమాజంలో మానవుడై పుట్టినందుకు సుఖించడానికి అర్హతలేదు జీవితంలో కష్టాలను ధైర్యంతో ఎదుర్కోవాలి వాటి పునాదులను మొదలంటా నాశనం చేసేందుకు అవసరమైతే ఆనందాన్ని, జీవితాన్ని ఆహుతి చేయవలసిఉంటుంది మనం కాకపోతే మన ముందు తరాలవాళ్ళైనా సుఖపడాలని ఆశిద్దాం" అంటూ నా కన్నీళ్ళని తన బలహీనమైన చేతులతో తుడిచాడు. "చెల్లాయ్! ఏదీ ఒక్కసారి నవ్వు. నీ చిరునవ్వు చూస్తూ నా ప్రాణాలు ఒదులుతా" అంటూఉండగానే విపరీతమైన దగ్గు, దగ్గులో రక్తం ప్రవహించడం మొదలెట్టాయి రక్తపు మడుగు మధ్య అన్నయ్య గిలగిలాకొట్టుకొంటున్నాడు. అయిదు నిమిషాలు అన్నయ్య నరకబాధ అనుభవించి మెడ వాల్చేశాడు "అన్నయ్యా" అంటూ, అన్నయ్య గుండెలమీద పడి ఏడ్చా.

నా ఏడ్పుకి పిల్లలిద్దరూ "అక్కయ్యా! భయమేస్తోందే" అంటూ నిద్రకళని కళ్లు నులుపుకుంటూ వచ్చారు. అన్నయ్యని చూసేసరికి "అన్నాయ్! ఈవేళ మాకు బొమ్మలు తీసుకొస్తానన్నావు తీసుకొచ్చావా" అంటూ అన్నయ్య దగ్గరకు వచ్చారు. నా ఏడుపు చూసి, రక్తంలో ఉన్న అన్నయ్యని చూసి పిల్లలు భయపడి గొల్లుమన్నారు అన్నయ్య ఆఖరున చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి అన్నయ్య ముఖంలో గంభీరత ఉంది సమాజ పరిస్థితులపై అన్నయ్యకు గల క్రోధం అన్నయ్య ముఖంలో ప్రస్ఫుటంగా గోచరించింది. అన్నయ్య మాటలు నాకొక దివ్యసందేశాన్నిచ్చాయి. ప్రపంచం అంతా శూన్యంగా కనబడింది. పిల్లల్నిద్దర్ని చెరి ఒకప్రక్కా తీసుకొని ఓదార్చేందుకు ప్రయత్నిస్తున్నా. దుఃఖంలో నోట మాట రావటం లేదు. ఇద్దర్నీ కౌగిలించుకొని నాలో నేను ఏడ్చా. ఆ చీకటిలో శూన్యంగా ఉన్న బయటకు చూశా. దూరంగా మినుకుమినుకుమంటున్న దీపం, మధ్య మధ్య అరుస్తున్న గుడ్లగూబల అరుపులుతప్ప నాకేమీ తెలియలేదు ★

ఆంధ్రవాఙ్మయ చరిత్ర
వెల రు 2-0-0 లు,
తపాలాఖర్చు ప్రత్యేకము
పోస్టు బాక్సు 212,
ఆంధ్రగ్రంథమాల మద్రాసు-1.

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

గర్భామృతము
సమస్త
గర్భాశయ రోగములకు
అద్భుతముగా పనిచేయును
మోడల్ ఫార్మసీ, విజయవాడ

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras